పురాతన భవనాలు వెంటనే ఖాళీ చేయాలి

పురాతన భవనాలలో నివాసం ఉంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. 19 వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకీయా సుల్తానా ఎర్రగడ్డ ఆనంద్‌నగర్‌లో పర్యటించి శిథిలావస్థకు చేరుకున్న గృహాలను ఖాళీ చేయాల్సిందిగా నివాసితులకు సూచించారు. డిప్యూటీ ఈఈ శ్రీరాములు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

- జూబ్లీహిల్స్

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ప్రజలు ఖాళీ చేయాలని ఉప కమిషనర్ రవికుమార్ పేర్కొన్నారు. హైదర్‌గూడలో శిథిలావస్థలో ఉన్న ఇంటిని గుర్తించి నోటీసులు అంటించామన్నారు. డీసీ మాట్లాడుతూ.. శిథిలావస్థలో ఉన్న ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని తద్వారా ప్రాణనష్టం జరుగవచ్చన్నారు. మరిన్ని ఇండ్లను గుర్తించి నోటీసులు అంటిస్తామని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామన్నారు.

- బండ్లగూడ /మైలార్‌దేవ్‌పల్లి

ప్రహరీ కూల్చివేత

హిమాయత్‌నగర్ : ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తున్న నేపథ్యంలో వీధి 1లోని పైపులైన్ బస్తీకి అనుకుని ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ప్రహరీ కూలిపోయే ప్రమాదం ఉందనే విషయాన్ని జీహెచ్‌ఎంసీ అధికారులు గుర్తించి ముందస్తు చర్యలో భాగంగా సోమవారం కూల్చివేశారు. బస్తీ వాసులకు ఇబ్బందులు లేకుండా నిర్మించుకోవాలని అపార్ట్‌మెంట్ వాసులకు అధికారులు సూచించారు.

డెంగీ కేసు నమోదు

బండ్లగూడ, సెప్టెంబర్ 2 : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఓ మహిళకు డెంగీ సోకింది. రాజేంద్రనగర్ హనుమాన్ నగర్‌లో నివాసం ఉంటున్న మహిళకు డెంగీ సోకినట్లు సమాచారం అందుకున్న జీహెచ్‌ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్ ఎంటామాలజీ సిబ్బందితో కలిసి వారి ఇంటికి చేరుకున్నారు. అక్కడ వివరాలను సేకరించిన అనంతరం వారు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఇంటి పరిసర ప్రాంతాల్లో ఫాగింగ్ చేపట్టడంతో పాటు పరిసరాలను పరిశుభ్రం చేశారు.

వానల నేపథ్యంలో..అప్రమత్తంగా ఉండాలి

అధికారులతో హిమాయత్ సాగర్ జలాశయం సందర్శించిన రంగారెడ్డి కలెక్టర్

బండ్లగూడ : ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రంగారెడ్డి కలెక్టర్ శశాంక తెలిపారు. సోమవారం ఆయన హిమాయత్‌సాగర్ జలాశాయన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. జలాశయంలోని నీటి మట్టం, గేట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జలమండలి అధికారులను ఎగువ నుంచి వస్తున్న వరద నీరు, ఎంత నీటి మట్టం వరకు నీటిని వదిలే అవకాశం వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రజలు కూడా అవసరమైతే తప్ప భయటకు రావద్దని సూచించారు. హిమాయత్‌సాగర్ నీటి మట్టం ప్రస్తుతం 1760 వద్ద ఉండటంతో అధికారులు సిబ్బంది పరిశీలించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకట్‌రెడ్డి, రాజేంద్రనగర్ తహసీల్దార్ రాములు, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర, జలమండలి జనరల్ మేనేజర్ డెవిడ్‌రాజు, మేనేజర్ గోవింద్ పాల్గొన్నారు.

శంషాబాద్ పట్టణంలోని కాముని చెరువును పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న రంగారెడ్డి కలెక్టర్ శశాంక, తదితరులు

చెరువులను కాపాడే బాధ్యత అధికారులదే

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 2 : చెరువులను కాపాడే బాధ్యత అధికారులదేనని జిల్లా కలెక్టర్ కే శశాంక సూచించారు. శంషాబాద్ పట్టణంలోని కాముని చెరువును ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. చెరువులు విస్తీరణంతో పాటు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో నిర్మాణాలు చేసిన వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాముని చెరువు రక్షణకు ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు పని చేయాలన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వారితో శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, కమిషనర్ సుమన్‌రావు,ఆర్డీవో వెంకట్‌రెడ్డి, శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్తు, నాయబ్ తహసీల్దార్ సంతోష్‌కుమార్, ఇరిగేషన్ ఏఈ మౌనిక, ఆర్ఐ సంజీవ, పలువురు అధికారులు ఉన్నారు.

వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని.. వర్షం నీరు రోడ్లపై నిలువకుండా చర్యలు తీసుకోవాలని 18వ సర్కిల్ డీసీ ప్రశాంతి సూచించారు. సోమవారం కేబీఆర్ పార్క్ రోడ్ గేట్ నంబర్-2 వద్ద నిలిచిపోయిన వర్షం నీటిని స్ట్రామ్ వాటర్ డ్రైన్లలోకి తరలించేందుకు మాన్‌సూన్ బృందాలతో కలిసి పనులు చేపట్టారు. ఆయా పనులను జూబ్లీహిల్స్ సర్కిల్ ఏఎంఓహెచ్ డాక్టర్ భార్గవ్ నారాయణతో కలిసి పరిశీలించారు.

- జూబ్లీహిల్స్

ఖైరతాబాద్ : ప్రేమ్‌నగర్ కాలనీలో రోడ్డుపైకి ఒరిగిపడిన భారీ వృక్షం

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో అస్తవ్యస్త పాలన

బండ్లగూడ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా పాలన అస్తవ్యస్తంగా మారిందని కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్పొరేషన్ మేయర్ లతాప్రేమ్‌గౌడ్ ప్రజా సమస్యలను విస్తరిస్తున్నారని దీంతో కాలనీ, బస్తీవాసులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనారు. మేయర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కార్పొరేషన్ పరిధిలో పాలన అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు.

కౌన్సిల్ సమావేశం రద్దు..

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కౌన్సిల్ సమావేశం మేయర్ లతాప్రేమ్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. కౌన్సిల్‌లో ప్రవేశ పెట్టిన పలు అంశాలపై కార్పొరేటర్లు తిరస్కరించి బయటకు వచ్చేశారు. అనంతరం పలువురు కార్పొరేటర్లు మాట్లాడుతూ.. మేయర్ లతాప్రేమ్‌గౌడ్, కార్పొరేషన్ అధికారులు ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నారని పేర్కొన్నారు.

తిన్నింటికే కన్నం వేసిన దొంగను.. సీడీఆర్ పరిజ్ఞానం పట్టేసింది

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 2 : అన్నం పెట్టిన ఇంటికే కన్నం వేసిన దొంగను ఫిలింనగర్ పోలీసులు సీడీఆర్ సాయంతో పట్టుకున్నారు. ఇటీవల జరిగిన ఓ దొంగతనం కేసులో దొంగతో పాటు అతనికి సహకరించిన ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఫిలింనగర్ రోడ్ నం.86, ఫేజ్ నం.2 లో ఉన్న ఒక ఇంటిలో ఏపీలోని కృష్ణా జిల్లాకు చెందిన ముద్రబోయిన మురళి ఆరు నెలలుగా కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆ కుటుంబ యజమాని, అతని పెద్ద కుమారుడు అమెరికాలో ఉన్న సమయంలో మురళి చోరీ చేసేందుకు పథకం వేశాడు. అప్పటికే అదను కోసం వేచిచూస్తున్న అతను.. కుటుంబ యజమానురాలు, ఆమె చిన్న కుమారుడు ఆగస్టు 20, 21 తేదీల్లో ఆఫీస్ కాన్ఫరెన్స్ కోసం మోకిలకు వెళ్లారు. అదే సమయంలో మురళి.. తన సోదరుడు ముద్రబోయిన నవీన్, అతని స్నేహితుడు జుట్రు సాంబశివరావులతో కలిసి బంగారు, వెండి, వజ్రాభరణాలతో పాటు విదేశీ కరెన్సీని చోరీ చేశారు. చోరీ జరిగిన విషయాన్ని గుర్తించిన బాధితులు ఈ నెల 21 తెల్లవారుజాముున ఫిలింనగర్ పీఎస్‌లో ఫిర్యాదుచేయగా వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్ సారథ్యంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. జయరామ్ ఆధ్వర్యంలో కాల్ డిటెక్ట్ రికార్డ్ (సీడీఆర్) లొకేషన్ ఆధారంగా కృష్ణా జిల్లా కాటూరు మండలంలో ఉన్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. సోమవారం ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో నిందితుల నుంచి రెండు జతల డైమండ్స్.. గోల్డ్ ఇయర్ రింగ్స్, వెండి పూజా సామగ్రి, 5 రిస్ట్ వాచీలు, విదేశీ కరెన్సీ, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో పాల్గొన్న డీఐతో పాటు డీఎస్ఐ జె.శ్రీకాంత్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వి.జనార్దన్ నాయక్‌లను డీసీపీ అభినందించారు.

కష్టపడి పని చేసే వారికి గుర్తింపు

బీఆర్ఎస్‌లో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని కోరుతూ.. సోమవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుర్రంపల్లి యాదగిరి హరీశ్‌రావును కోరారు. ఈ సందర్భంగా అత్తాపూర్‌లో యాదగిరి మాట్లాడుతూ.. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అత్తాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో సముచిత స్థానం ఉందన్నారు. దానిని నిలబెట్టేందుకు కష్టపడి పని చేస్తామన్నారు.

- మైలార్‌దేవ్‌పల్లి

శ్రీవెండికొండ సిద్ధేశ్వర స్వామి జాతర

శంషాబాద్ పట్టణంలోని శ్రీవెండికొండ సిద్ధేశ్వరస్వామి జాతర వైభవంగా కొనసాగుతున్నదది. సోమవారం శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మామహేందర్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి, స్వామి వారికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండిగోపాల్ యాదవ్, గణేశ్ గుప్త, వెంకటేశ్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు ఆలయ ట్రస్టు చైర్మన్ నరేందర్, పరమేశ్వరి బీఆర్ఎస్ నాయకులు కార్తీక్‌రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీశ్, మంచర్ల మోహన్‌రావు, చిన్నగండు రాజేందర్, శంకర్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి పాల్గొన్నారు.

- శంషాబాద్ రూరల్

మెరుగైన సేవలందించాలి

ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలందించేందుకు చర్యలు తీసుకోవాలని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి సూచించారు. సోమవారం శ్రీరాంనగర్ ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ నవనీత్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తిశ్రీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

- జూబ్లీహిల్స్

ఒప్పందాన్ని వెనక్కి తీసుకోవాలి

ఎమ్మెల్సీ కోదండరాంను కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 2 : ఎస్సీ గురుకులాల్లో మానసికోల్లాసం తరగతుల పేరుతో ఆధ్యాత్మిక భావజాలాన్ని బోధించే ప్రయత్నం జరుగుతుందని బ్రహ్మకుమారీస్ సంస్థతో చేసుకునే ఒప్పందాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ సోమవారం ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రతినిధి బృందం ఎమ్మెల్సీ కోదండరాంకు వినతిపత్రం అందజేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలిఉల్లా ఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర మాట్లాడుతూ.. ఎస్సీ గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణి మత బోధనను రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సీఎంతో మాట్లాడి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కోదండరాం హామీ ఇచ్చారని వారు చెప్పారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సత్యప్రసాద్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ రవీందర్ దత్తు హాస్టల్ అధికారులకు సూచించారు. సోమవారం పాలమాకులలోని మహాత్మాజ్యోతిరావు పూలే బాలికల హాస్టల్‌ను తనిఖీ చేశారు. కిచెన్ రూంలో ఉన్న బియ్యాన్ని పరిశీలించారు. 15 రోజులకు ఒక్కసారి హాస్టల్స్‌ను తనిఖీ చేస్తామని, ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తామన్నారు. తనిఖీలు చేసిన వారిలో ఆర్ఐ సంజీవ, అధికారులు ఉన్నారు.

- శంషాబాద్ రూరల్

నిమ్స్‌లో రక్తదాన శిబిరం

తెలుగు మామ్స్ నెట్వర్క్, జేసీఐ హైదరాబాద్ మైత్రి, సహజ ఫౌండేషన్, ఏక్ కథమ్ ఫౌండేషన్, నిమ్స్ ఆధ్వర్యంలో సోమవారం దవాఖానలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని బ్లడ్ బ్యాంక్ హెచ్‌వోడీ డాక్టర్ శాంతి ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ సుధీర్, డాక్టర్ మహేశ్, డాక్టర్ మురళి, శేఖర్ పాల్గొన్నారు.

- ఖైరతాబాద్

ఈవీఎంల పరిశీలన

రాజేంద్రనగర్ మండల కార్యాలయంలో భద్ర పరిచిన ఈవీఎంలను జిల్లా కలెక్టర్ శశాంక సోమవారం వివిధ రాజకీయ నాయకుల సమక్షంలో పరిశీలించారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి సాధారణ పరిశీలనలో భాగంగా ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వై.శ్రీధర్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు. - బండ్లగూడ

పరీక్షలు.. వైద్య శిబిరాలు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. డెంగ్యూ నివారణకు ఎంటామాలజీ విభాగంతో కలిసి వెక్టర్ బోర్న్ డిసీజెస్ హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నారు. సోమవారం శ్రీరాంనగర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో రహ్మత్‌నగర్, శ్రీరాంనగర్ ప్రాంతాల్లో ఔట్‌రీచ్ హెల్త్ క్యాంప్‌లు నిర్వహించారు. స్థానికులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఏఎన్ఎంలు వసంత, తబస్సుం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

- జూబ్లీహిల్స్

నాణ్యమైన తాగునీరు అందించేందుకు ..



నాణ్యమైన తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జలమండలి డివిజన్-6 జనరల్ మేనేజర్ ఎస్.హరిశంకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం డివిజన్-6 పరిధిలోని ఎర్రగడ్డ రిజర్వాయర్‌ను సెక్షన్ మేనేజర్ ఎం.శ్రీనివాస్‌తో కలిసి సందర్శించి క్లోరిన్ పాయింట్‌ను పరిశీలించారు. నీటి సరఫరా సమయంలో బోరబండ, ఎన్ఆర్ఆర్ పురం సైట్-1, ప్రభాత్‌నగర్ స్లమ్స్ ప్రాంతాల్లో నీటి నాణ్యతను పరిశీలించారు. తాగునీటిలో ఆర్.సి. 0.5 పి.పి.ఎమ్. క్లోరిన్ శాతం సాధారణ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. సమస్యలుంటే ఫిర్యాదులను 155313 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని కోరారు. బోరబండ సెక్షన్ మేనేజర్ జె.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

- జూబ్లీహిల్స్

సమన్వయంతో నిమజ్జనోత్సవాలు

రచనలు, పాటలను ఆవిష్కరిస్తున్న దైవజ్ఞశర్మ

ఖైరతాబాద్ : ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, జీహెచ్‌ఎంసీ తదితర శాఖల సమన్వయంతో 17న గణేశ్ నిమజ్జనోత్సవాలను నిర్వహిస్తున్నామని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షులు జి. రాఘవ రెడ్డి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 44 ఏండ్లుగా నిమజ్జనోత్సవాల్లో పాలుపంచుకుంటున్నామని, ఈ ఏడాది ఏర్పాట్లపై సీఎం, ఇన్‌చార్జి మంత్రులతో పాటు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సీపీ, ఆయా జిల్లాల కలెక్టర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్, మేయర్లతో సమన్వయ సమావేశాలు నిర్వహించామని తెలిపారు. ప్రతి గణపతి మండపం, ప్రభుత్వ యంత్రాంగాలను సమన్వయపరుస్తూ 253 గణేశ్ యాక్షన్ టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. గత ఏడాది 1.25లక్షల విగ్రహాలు నిమజ్జనమయ్యాయని, ఈ ఏడాది 1.40లక్షల విగ్రహాలు ప్రతిష్ఠిస్తున్నారన్నారు. సీఎం ప్రతి మండపానికి ఉచిత విద్యుత్‌ను అందిస్తామని ప్రకటన చేయడాన్ని హర్షిస్తున్నామన్నారు. జీహెచ్‌ఎంసీ, రంగారెడ్డి, మేడ్చల్ పరిధిలో వందకు పైగా చెరువులు, బేబీ పాండ్ల వద్ద ఏర్పాట్లు చేస్తున్నారని, రవాణా శాఖ నిర్ణయించిన ధరలకే నిమజ్జనం వాహనాలు నడుస్తాయన్నారు. 17, 18 తేదీల్లో ఆర్టీసీ, ఎంఎంటీఎస్, మెట్రోలు ప్రత్యేక సర్వీసులు అందిస్తాయని, అలాగే నిమజ్జనంలో ప్రత్యక్షంగా పాల్గొనే 50 లక్షల మంది ఇబ్బందులు కలుగకుండా ఆధ్యాత్మిక, ధార్మిక సేవా సంస్థలు, ప్రభుత్వ విభాగాల సమన్వయంతో తమ సమితి ఏర్పాట్లు చేస్తుందన్నారు. సమావేశంలో సమితి వ్యవస్థాపక ఉపాధ్యక్షులు కరోడిమల్, ఉపాధ్యక్షులు మెట్టు వైకుంఠం, కార్యదర్శులు డాక్టర్ శశిధర్, కె. మహేందర్, కోశాధికారి శ్రీరాం వ్యాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోవింద్ రాఠే పాల్గొన్నారు.

మట్టిగణపతులనే పూజించాలి

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, టీ పీసీసీ ప్రచార కమిటీ కో- కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పిలుపునిచ్చారు. ఖైరతాబాద్ బడా గణేశ్ వద్ద ప్రముఖ రచయిత, ప్రజా కవి, మట్టి గణేషా షార్ట్ ఫిలిం డైరెక్టర్ దాచేపల్లి దేవేందర్ గుప్తా రూపొందించిన దాచేపల్లి రచనలు, పాటలను సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, రమేశ్, మహేశ్ యాదవ్, దయానంద్, మల్లికార్జున్, భాస్కర్ గుప్తా పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో రోగి మృతి

వెంగళరావునగర్ : అనుమానాస్పదస్థితిలో రోగి మృతి చెందిన ఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్, కొండపాకకు చెందిన ముద్రబోయిన దుర్గయ్య వాచ్‌మన్. తన కుటుంబంతో శ్రీకృష్ణానగర్‌లో ఉంటున్నారు. ఆదివారం ఉదయం దుర్గయ్యకు జ్వరం రావడంతో మాక్స్ ఎయిడ్ దవాఖానకు తీసుకెళ్లారు. వైద్యులు దవాఖానలో చేరిన అరగంట తర్వాత చనిపోయాడని చెప్పారని తన భర్త మృతిపై అనుమానాలు ఉన్నాయని భార్య హైమ మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై మాక్స్ ఎయిడ్ దవాఖాన ఎండీ సంపత్ రెడ్డిని వివరణ కోరగా.. దవాఖానకు దుర్గయ్యను తెచ్చేటప్పటికే.. అతను మృతి చెంది ఉన్నాడని తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం

ఖైరతాబాద్ : షాపింగ్‌కు బంధువుల ఇంటికివెళ్లిన ఓ మహిళ కనిపించకుండా పోయింది. ఖైరతాబాద్ పీఎస్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఏఎస్సై శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం.. ఇందినగర్‌కాలనీలోని ఎంసీహెచ్ క్వార్టర్స్‌లో నివాసం ఉండే రెంటపల్లి సరస్వతికు భర్త ప్రభాకర్ రావు, కొడుకు తరుణ్, కుమార్తె లావణ్య ఉన్నారు. సరస్వతి సోమాజిగూడలోని ఓ ప్రైవేట్ దవాఖానలో ఉద్యోగి. ఆదివారం ఖైరతాబాద్ డబుల్ బెడ్రూం గృహంలోని బంధువుల ఇంటికి వెళ్లి అక్కడి నుంచితో షాపింగ్‌కు వెళ్లి వస్తానని కుమార్తెకు చెప్పి బయలుదేరింది. కొడుకు తరుణ్ బంధువుల ఇంటికి ఫోన్ చేసి తన తల్లి గురించి ఆరాతీయగా, ఆమె రాలేదని చెప్పారు. ఆమె ఫోన్ ఇంటి వద్దే పెట్టి వెళ్లడంతో సమాచారం దొరకలేదు. దీంతో భర్త ప్రభాకర్ రావు ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భర్తతో గొడవపడి..

శంషాబాద్ రూరల్ : భార్యాభర్తల మధ్య గొడవ జరుగడంతో భార్య అదృశ్యమైన ఘటన సోమవారం శంషాబాద్ రూరల్ పీఎస్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మదన్‌పల్లికి చెందిన పాత్లవత్ సోమ్లా అతడి భార్య నీల ఆగస్టు 31న ఇంట్లో గొడవ పడ్డారు. ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లిన నీల తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికిన ఫలితం లేకపోవడంతో సోమవారం శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

మధుబన్ కాలనీలోని శ్రీ విజయ కనక దుర్గ ఆలయంలో ప్రతి అమావాస్య నాడు అన్నవితరణ కార్యక్రమం ఉంటుందని ఆలయ నిర్వాహకులు దాసోజు శ్రీనివాస్ చారి, సతీశ్ పేర్కొన్నారు. సోమవారం ఆలయంలో మధ్యాహ్నం నుంచి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

- మైలార్‌దేవ్‌పల్లి

సమావేశంలో మాట్లాడుతున్న భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవ రెడ్డి

హైదరాబాద్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం

I.A. 1 of 2024
in
A.S.No. 1651 of 2003

దిగువ తెలిపిన వారి మధ్య:
1. మహమ్మద్ రజ్జార్ ఖాన్ తండ్రి ఎండి. ఖాన్, వయస్సు 74 సంవత్సరాలు నివాసం 16.04.527/1, చంచల్‌గూడ, హైదరాబాద్.
2. మహబూబ్ ఖాటూన్ భర్త హమీద్ అలీఖాన్ తండ్రి మహమ్మద్ సాదత్‌ఖాన్, వయస్సు 80 సంవత్సరాలు నివాసం 16-4-704, న్యూరోడ్, చంచల్‌గూడ, హైదరాబాద్.
3. మహమ్మద్ కరమ్‌ఖాన్ తండ్రి ఎం.యస్.ఖాన్, వయస్సు 75 సంవత్సరాలు, నివాసం : 16-4-527/1, చంచల్‌గూడ, హైదరాబాద్.
4. Md. Mehdi అలీఖాన్ తండ్రి Md. సాదత్‌ఖాన్, వయస్సు 70 సంవత్సరాలు, నివాసం : 16-4-527/1, చంచల్‌గూడ, హైదరాబాద్.
5. గౌస్ మహమ్మద్ ఖాన్ తండ్రి Md. సాదత్‌ఖాన్, వయస్సు 68 సంవత్సరాలు, నివాసం : 16-4-527/1, చంచల్‌గూడ, హైదరాబాద్.
6. Md. హమీద్ అలీఖాన్ తండ్రి M.S. ఖాన్, వయస్సు 60 సంవత్సరాలు, నివాసం : 16-4-527/1, చంచల్‌గూడ, హైదరాబాద్.
... పిటిషనర్లు/అప్పీలెంట్ నం. 14,13,15,16,17,18 వరుసుగా.
మరియు
1. సిల్వర్ వ్యాలీ పార్క్స్, ప్రాతినిధ్యంవహించు దాని భాగస్వామి శ్రీ నరేందర్ కుమార్ అగర్వాల్ తండ్రి రాంలాల్ వయస్సు 60 సంవత్సరాలు నివాసం 8-2-268/A/18, అరోర్ కాలనీ, రోడ్ నం.3, బంజారాహిల్స్, హైదరాబాద్. 2. లీలా బాయి భర్త యస్.ఎల్. అగర్వాల్, వయస్సు 72 సంవత్సరాలు, నివాసం, ఇ.నం. 15-1-53, ఉస్మాన్ గంజ్, హైదరాబాద్. 3. చిన బసప్ప తండ్రి కలప్ప, వయస్సు 80 సం.లు నివాసం గంగారాం (గ్రా), వికారాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా. 4. వీర్ శెట్టి తండ్రి మహలింగం వయస్సు 85 సం.లు నివాసం గంగారాం (గ్రా), వికారాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా. 5. గోపాల్ తండ్రి హనన్‌జీ వయస్సు 82 సం.లు నివాసం ఇం.నం. 136652/బి, జియాగూడ, పూరానాపూల్, హైదరాబాద్. 6. అనంతరం తండ్రి లక్ష్మయ్య వయస్సు 75 సం.లు నివాసం ఇ.నం. 6/54, ఓల్డ్ గంజ్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లా. 7. విశ్వనాథం తండ్రి లక్ష్మయ్య వయస్సు 75 సం.లు నివాసం 6/54, ఓల్డ్ గంజ్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లా. 8. మొగలయ్య తండ్రి లాలయ్య వయస్సు 78 సం.ల వ్యవసాయం, నివాసం బీదర్, కర్ణాటక రాష్ట్రం. 9. రామయ్య తండ్రి లాలయ్య వయస్సు 74 సం.లు వ్యాపారం నివాసం సంగారెడ్డి, హల్లి బీదర్, కర్ణాటక రాష్ట్రం. 10. జి. శంకరప్ప తండ్రి గాలప్ప వయస్సు 85 సం.లు నివాసం గంగారాం (గ్రా) వికారాబాద్ (మం), రంగారెడ్డి జిల్లా. 11. యాదిలాల్ తండ్రి శంకర్‌జీ వయస్సు 85 సం.లు GPA హనుమాన్‌దాస్ తండ్రి ఎం. శర్మ నివాసం. ఇ.నం. 6-2-87, చింతల్ బస్తీ, హైదరాబాద్.
... రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్ నం. 1 నుండి 11 వరకు
12. హయత్ ఖాటూన్ భర్త మెహది అలీ ఖాన్ (లేట్). 13. బుర్హాన్ ఖాటూన్ భర్త మహమ్మద్ రసూల్ ఖాన్ (లేట్). 14. అక్బర్ ఖాటూన్ భర్త మెహది హసన్ ఖాన్ తండ్రి మహమ్మద్ కరన్ ఖాన్, వయస్సు 53 సం.లు నివాసం ఇం.నం. 16-4-696, న్యూరోడ్, డబీర్‌పురా, హైదరాబాద్. 15. ఎం.డి. జాఫర్ అలీఖాన్, తండ్రి ఎం.డి. ఫతేఖాన్, వయస్సు 32 సం.లు నివాసం ఇం.నం. 16-4-527/1, చంచల్‌గూడ, హైదరాబాద్. 16. ఎం.డి. అజాజ్ అలీ ఖాన్ తండ్రి ఎం.డి. ఫతేఖాన్, వయస్సు 30 సం.లు వృత్తి: స్టూడెంట్, నివాసం: ఇ.నం. 16-4-527/1, చంచల్‌గూడ, హైదరాబాద్. 17. ఇక్బాల్ అలీఖాన్ తండ్రి మెహది అలీఖాన్, వయస్సు 45 సం.లు నివాసం ఇ.నం. 17-8-591, డబీర్‌పురా, హైదరాబాద్. 18. అఫ్జల్ అలీఖాన్ భర్త మెహది అలీఖాన్, వయస్సు 48 సంవత్సరాలు నివాసం: 17-8-591, చంచల్‌గూడ, హైదరాబాద్. 19. గౌసియా సుల్తానా తండ్రి మెహది అలీఖాన్ తండ్రి మిర్జా మెహది ఖాన్ వయస్సు 48 సం.లు నివాసం 13-6-434/సి/1, మారుతీనగర్, రింగ్‌రోడ్, లంగర్ హౌస్, హైదరాబాద్.
... అప్పీలెంట్ నం. 2,4,6,7,8,9,10/రెస్పాండెంట్స్.
పైన తెలిపిన అపీలుదారులు గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జ్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లా గారి సమక్షంలో O.S.No.29 ఆఫ్ 1991లో ఇవ్వబడిన 25.02.2003 తేదీనాటి డిక్రీ మరియు తీర్పును సవాలు చేస్తూ హైదరాబాద్ వద్ద గౌరవనీయ తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సమక్షంలో A.S.No.1651 ఆఫ్ 2003 ప్రకారం పైన తెలిపిన మొదటి అపీల్ దాఖలు చేశారు అయితే, 26.12.2022 తేదీనాటి తీర్పు ద్వారా నాన్-ప్రాసిక్యూషన్ నిమిత్తం సదరు అపీల్ అనగా A.S.No.1651 ఆఫ్ 2003 కొట్టివేయబడినది. సదరు అపీల్ కొట్టివేయబడినందున బాధపడినారు, మరియు పైన తెలిపిన సదరు పిటిషనర్లు డిలే కండోన్ పిటిషన్ (A.S.No.1651 ఆఫ్ 2004లో I.A.No.1 ఆఫ్ 2024 ద్వారా) మరియు రిస్టోరేషన్ పిటిషన్ (A.S.No.1651 ఆఫ్ 2004లో I.A.No.2 ఆఫ్ 2024 ద్వారా) దాఖలు చేశారు. గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం I.A.No.1 ఆఫ్ 2024 (కండోన్ డిలే పిటిషన్)లో ఆర్డర్ నోటీసులకు అనుమతించినది. అయితే పైన తెలిపిన అపీల్‌లో అపీలుదారులు అనగా అప్పీలెంట్ నెం. 2, 4, 6, 7, 8, 9, 10 మరియు ప్రతివాది/ డిఫెండెంట్ నెం.1 నుండి 11 వారికి పంపబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల A.S. No.1651 ఆఫ్ 2003లో I.A.No.3 ఆఫ్ 2024లో ఇవ్వబడిన 13.08.2024 తేదీనాటి ఉత్తర్వు ద్వారా సదరు గౌరవనీయ న్యాయస్థానం పత్రికా ప్రచురణ ద్వారా సదరు నోటీసును అందజేయవల్సిందిగా అర్జీదారులకు ఆదేశించినది. అందువల్ల పైన తెలిపిన అపీలుదారు నెం. 2, 4, 6, 7, 8, 9, 10 మరియు ప్రతివాది/ డిఫెండెంట్ నెం.1 నుండి 11 వారు గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం సమక్షంలో హాజరు కావల్సిందిగా పైన తెలిపిన కేసు 18.09.2024న ఉ.10.30 గం.కు వాయిదా వేయబడినదని గమనించగలరు. అందువల్ల మీరు అనగా పైన తెలిపిన చిరునామాదారులు పైన తెలిపిన తేదీ మరియు సమయంకు స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా హాజరు కావల్సిందిగా ఇందుమూలంగా తెలియజేయడమైనది, విఫలమైనచో సదరు విషయం మీ పరోక్షంలో విచారించి తగిన ఉత్తర్వులు జారీచేయబడతాయి.
(మీర్జా నిసార్ అహ్మద్ బేగ్ నిజామి)
మీర్జా అమేనా బేగం, మీర్జా ముజాఫర్ అహ్మద్ బేగ్
షేక్ అహ్మద్ అలీ, మహ్మద్ ముస్తాఫా నవాజ్, సయ్యద్ మహమూద్ కాద్రి,
షేక్ రియాజ్ మన్సూరి, అర్జీదారుల తరఫున న్యాయవాది.